జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం- ప్రజల కోసం
## నిజామాబాద్
ఆదివారం, 23, జూన్ 2024 | 4 పేజీలు



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న ప్రజాజ్యోతి జాతీయ దినపత్రికకు నిజామాబాద్ జిల్లావ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

సంప్రదించవలసిన నెంబర్లు
9493175691, 9908327950
7989694528, 9440231967

### ధరణి సమస్యలను వెంటనే పరిష్కరించాలని
# అధికారులకు ఆదేశం

**ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**



2లో..

**రెంజల్ ( ప్రజా జ్యోతి ) జూన్ 22 :** భూ సంబంధిత అంశాలపై ధరణి కింద దరఖాస్తులు చేసుకున్న రైతుల సమస్యలను పరిష్కరించాలనే బోధన్ నియోజకవర్గ శాసన సభ్యులు పి.సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు.శనివారం నవీపేట మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన రైతులతో ఎమ్మెల్యే, కలెక్టర్ ముఖాముఖిగా భేటీ అయ్యారు. నియోజకవర్గ స్థాయిలో రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే, కలెక్టర్, క్షేత్రస్థాయిలో పరిశీలనకు శ్రీకారం చుట్టారు.ఒక్కో రైతు వారీగా సమస్యలను అడిగి తెలుసుకుని, అందుకు గల కారణాల గురించి అధికారులను ఆరా తీశారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచనలు చేశారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో స్థల పరిశీలన జరపాలని ఆదేశించారు.



## సారు
# జర ఇదర్ దేకో

మోర్తాడ్ జూన్ 22ప్రజా జ్యోతి ప్రతినిధి

అందులో అధికారుల వాటా ఎంత ?రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చిన స్పందించని వైనంమామూళ్ల మత్తులో మునుగుతున్నారా ?రాజకీయ ఒత్తిళ్లకు గురవుతున్నారా ?అక్రమ ఇసుక డంపులకు అధికారులు అడ్డనా ?సెలవు దినాల్లో జోరుగా సాగుతున్న వైనంఇసుక డంపుల వద్దకు రాని ఆర్. ఐ.నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండల కేంద్రంలోని ఆయా గ్రామాలలో విచ్చలవిడిగా ఇసుక డబ్బులు ఇసుకసురులు తమకు ఇష్టం వచ్చినట్లుగా దోచుకుంటున్నారు మరికొందరు ఇసుకను డంప్ చేసుకొని యదేచ్ఛగా విక్రయాలు జరుపుతున్నారు ఒకవైపు వాగు పరివాహక ప్రాంత రైతులు ఇసుక తరలింపు ఆపాలని రైతులు ప్రజలు కోరుతున్న దానిని పెడచెవిన పెట్టే తమ వ్యాపారులను చీకటి మాటున మూడు పువ్వులు ఆరు కాయలుగా యదేచ్ఛగా కొనసాగుతున్నరు. ప్రధానంగా ఇసుక డంపులను సీజ్ చేయవలసిన అరికట్టాల్సిన అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని దానిపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.ఇకపై అయినా అధికారులు మొద్దు నిద్ర వదిలి ప్రభుత్వ ఖజానాకి గండి కొట్టే వారిపై చర్య తీసుకోవాలని రైతులు ప్రజలు కోరుతున్నారు.

# ధరణి సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశం





మొదటి పేజీ తరువాయి

అర్హత కలిగిన వారి దరఖాస్తులను సత్వరమే పరిష్కరిస్తూ, వాస్తవ పరిస్థితులతో కూడిన నివేదికను ఆర్డీఓ లాగిన్ కు ఫార్వార్డ్ చేయాలని సూచించారు. వారం వ్యవధిలో అన్ని పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని గడువు విధించారు. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, నిబంధనలకు అనుగుణంగా అర్హతలు కలిగి ఉన్న ప్రతి రైతుకు ప్రయోజనం కలిగేలా చర్యలు తీసుకుంటున్నామని రైతులకు భరోసా కల్పించారు. ఈ దిశగా అధికారులను సన్నద్ధం చేసి, యుద్ధప్రాతిపదికన ధరణి పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించేలా కృషి చేస్తున్నామని అన్నారు. వివిధ కారణాలతో పెండింగ్ లో ఉంచిన ధరణి దరఖాస్తులను వెంటనే పరిశీలన జరిపి అర్హులైన రైతులకు పట్టా పాస్ బుక్కులు, సక్సేషన్, నాలా కన్వర్షన్, ఖాతా మెర్జింగ్, పాస్ పుస్తకాలలో డేటా కరెక్షన్ వంటి సమస్యలను పరిష్కరించేలా అధికారులకు దిశానిర్దేశం చేశారు. రైతులతో భేటీలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, ఎంపిపి ఎస్.శ్రీనివాస్, తహసీల్దార్ నారాయణ, ఎంపిడిఓ నాగనాథ్, స్థానిక అధికారులు, ఆయా గ్రామల రైతులు పాల్గొన్నారు.

# మహిళ శక్తి కార్యక్రమాలపై అవగాహన సదస్సు

**జగిత్యాల ప్రతినిధి : జూన్ 22 ( ప్రజాజ్యోతి ):** జగిత్యాల జిల్లా సమాఖ్య కార్యాలయంలో ఐకేపీ ఏపీఎం లు,సీసీ లతో సమీక్ష సమావేశం మరియు మహిళా శక్తి కార్యక్రమల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి సంపత్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ%శీ% మహిళ సంఘాల అభ్యున్నతికి మరియు వారి ఆర్థిక పురోగతి కోసం మహిళా శక్తి అనే కార్యక్రమం ద్వారా మహిళల యొక్క నైపుణ్యాలను వెలికి తీసి, తద్వారా ఆహార శుద్ధి కేంద్రాలు, క్యాంటీన్లను నెలకొల్పేందుకు కృషి చేస్తుందని అందుకోసం ఐకేపీ సిబ్బంది పూర్తి స్థాయిలో మహిళ సంఘాలను గుర్తించి శిక్షణ తరగతులకు హాజరయ్యేలా చూసి యూనిట్లు ఏర్పాటు చేయించాలని , ఇందుకోసం మహిళ లకు బ్యాంక్ లింకేజీ,స్త్రీనిధి రుణాలు ఇప్పించడం జరుగుతుందని అన్నారు. అలాగే మహిళలకు మైక్రో ఎంటర్ ప్రయిజెస్,మహిళ శక్తి కుట్టు కేంద్రాల ఏర్పాటు, పాడి పశువుల కొనుగోలు, పెరటి కోళ్ల పెంపకం,పాల కేంద్రాల ఏర్పాటు,మీ సేవా కేంద్రాల ఏర్పాటు,ఈవెంట్ మేనేజ్మెంట్,మహిళ శక్తి క్యాంటీన్ల ఏర్పాటు, ప్లాస్టిక్ వెస్ట్ మేనేజ్మెంట్,ఫుడ్ ప్రాసెస్ యూనిట్,వ్యవసాయ ఉపకరణాల అద్దె కేంద్రాలు తదితర అంశాలపై పూర్తి స్థాయిలో చర్చించడం జరిగిందన్నారు. జిల్లా ఎపిడి చరణ్ దాస్ మాట్లాడుతూ బ్యాంక్ లింకేజీ,శ్రీనిధి రుణాలు,కొత్త సంఘాల ఏర్పాటు తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా డిపియం లు విజయలక్ష్మి,మల్లేశం, మనిక్ రెడ్డి, వెంకటేష్,వనజ, ఎపియం లు,సి.సి. లు తదితరులు ఉన్నారు.




# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### – ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**రుద్రంగి జూన్ 22 ప్రజాజ్యోతి:** రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు.. శనివారం రుద్రంగి మండల కేంద్రంలో నిన్నటి రోజున తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీకి క్యాబినెట్ ఆమోదం తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ స్థానిక రైతులతో కలిసి మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు..వారు మాట్లాడుతూ కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లోనే రైతులకు మేలు జరుగుతుందని రైతు సంక్షేమం పై కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు పోతుంది అన్నారు..ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి 12-12-2018 నుంచి 2023 డిసెంబర్ 9వ తేదీకి రుణాలను తీసుకున్నా ఆ రైతులందరికీ రుణమాఫీ చేసేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని. అది కూడా ఏకకాలంలో రుణమాఫీ చేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు..2008 లో మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉన్నపుడు ఏకకాలంలో రైతులకు 68 వేల కోట్లు రుణమాఫీ చేశామని మళ్ళీ ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీతో రాష్ట్రంలో 31 వేల కోట్లు చేయడం జరుగుతుందని అన్నారు..గత పది సంవత్సరాలు క్రితం తెలంగాణ పేరిట అధికారంలోకి వచ్చిన కేసీఆర్ సర్కార్ పావలా పావలా ఇచిందేతప్ప అని అడుగు కూడా రైతు రుణమాఫీ చేసిన దాఖలాలులేవు.మొదటి 5 సంవత్సరాల్లో చేసింది కేవలం 16 వేల కోట్లే తరువాత 12వేల కోట్లు చేసిందన్నారు.రైతు బంధును రైతు భరోసాగా పేరు మార్చామని గతంలో గుట్టలకు రియల్ ఎస్టేట్ వెంచర్లకు రైతు బంధు ఇచ్చారని కానీ ఇప్పుడు నిజమైన రైతులకు ఇస్తామని, దానికోసం రాష్ట్రప్రభుత్వం కమిటీ వేసిందన్నారు...గతంలో రైతులకు ఉచిత కరెంటు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని,సన్నాపు వడ్లకు 500 రూపాయలు బోనస్ ఇచ్చిందన్నారు. రైతులకు శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వార రైతులకు సాగు నీరు అందించే లక్ష్యం పెట్టుకుంది అన్నారు..ఇది దేశ చరిత్రలోనే ఒక సాహసోపేతమైన నిర్ణయం అన్నారు..రైతుల పక్షాన ఈ ప్రాంత ప్రజల పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.



# కళ్యాపూర్ కిరణ్ షాపులో చోరీ

**రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 22 :**

మండలంలోని కళ్యా పూర్ గ్రామంలో గల కిరాణా షాపులో చోరీ అయినట్లు గ్రామస్తులు తెలిపారు. శుక్రవారం అర్ధరాత్రి సమయంలో గ్రామపంచాయతీ కార్యాలయ సమీప ఆవరణలో కిరాణా షాపులో గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడి, డబ్బులను మరియు సామాగ్రిని దొంగలించినట్లు యజమాని తెలిపారు. అలాగే గ్రామంలోని మరో గృహంలో కూడా చోరీకి పాల్పడి సుమారు 5 వేలకు పైగా రూపాయలు చోరీకి గురైనట్లు బాధితురాలు పేర్కొన్నారు. పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి కానిస్టేబుల్ వెళ్లి బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దయతో చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు.

# పంచాయతీ కార్యదర్శిని బదిలీ చేయవద్దు

**బోధన్,ప్రజాజ్యోతి,జూన్ 22 :**



బోధన్ మండలంలోని ఏరాజ్ పల్లి గ్రామ కార్యదర్శిగా గత మూడు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ ను బదిలీ చేయవద్దని గ్రామస్థులు శనివారం జిల్లా పంచాయతీ అధికారికి వినతి పత్రం అందజేశారు.పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ గత మూడు సంవత్సరాలుగా గ్రామంలోని పారిశుద్ధ్య పనులు,నీటి ఎద్దడి లేకుండా తగు చర్యలు తీసుకుంటూ గ్రామంలో వంద శాతం ఇంటిపన్ను వసూళ్లు చేస్తున్నారని గ్రామస్థులు తెలిపారు.రాజకీయ ఒత్తిళ్లతోనే బదిలీకి కారణమని అన్నారు. కావున కార్యదర్శి బదిలీ రద్దు చేయాలని గ్రామస్థులు కోరారు.

# స్ఫూర్తి పురస్కారాలకు గంట పద్మ ఎంపిక

### – 26న రవీంద్రభారతిలో ప్రదానోత్సవం

**రామగిరి, జూన్ 22 (ప్రజాజ్యోతి) :** వసుంధర విజ్ఞాన వికాస మండలి 31వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని పలు రంగాల్లో కృషి చేస్తున్న పలువురిని స్ఫూర్తి పురస్కారాలకు ఎంపిక చేయడం జరిగింది. అందులో భాగంగా రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన గంట పద్మ (తాజా మాజీ సర్పంచ్) చేసిన సామాజిక సేవలు గుర్తించి స్ఫూర్తి పురస్కారాలకు ఎంపిక చేసినట్లు సంస్థ అధ్యక్షుడు వైద్యుడు మధుకర్ రెడ్డి తెలిపారు. వీరికి ఈ నెల 26 తేదీన హైదరాబాదులోని రవీంద్ర భారతిలో జరిగే కార్యక్రమంలో ప్రముఖుల చేతుల మీదుగా గంట పద్మ కు పురస్కారాన్ని అందజేయడం జరుగుతుందని తెలిపారు. స్ఫూర్తి పురస్కారానికి ఎంపి కావడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# బండి సంజయ్‌ని కలిసిన బదనకల్ బిజెపి నాయకులు

**ముస్తాబాద్ జూన్ 22(ప్రజాజ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని బంధనకల్ గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు కరెడ్ల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 50 మంది కార్యకర్తలతో కరీంనగర్ ఎంపీ కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. కరీంనగర్ ఎంపీగా అత్యధిక మెజారిటీతో గెలిచి కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రిగా ముస్తాబాద్ మండల అభివృద్ధికి కృషి చేయాలని బండి సంజయ్ ని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కరెడ్ల రమేష్ రెడ్డి,మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు బుచ్చెల్లి,బదనకల్ గ్రామ భూత్ అధ్యక్షులు పోచంపల్లి దేవరాజ్,తుపాకుల యాదగిరి గౌడ్,జెల్లా శ్రీకాంత్, నాయకులు కస్తూరి గాల్ రెడ్డి, చిగురు మధు,చింతాకుల మహేష్,కావటి శ్రీనివాస్, కరెడ్ల రాధాకృష్ణారెడ్డి మరియు బిజెపి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నగరపాలక సంస్థ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన అదనపు కలెక్టర్ ప్రఫూల్ దేశాయ్

**ప్రజాజ్యోతి కరీంనగర్ టౌన్:** కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో శనివారం రోజు లోకల్ బాడీ అడిషనల్ కలెక్టర్ ప్రఫూల్ దేశాయ్ కమీషనర్ గా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. కమీషనర్ చాంబర్ లో నగరపాలక సంస్థ లోని వివిధ విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించారు. నగరపాలక సంస్థ పరిపాలన, పలు అభివృద్ధి అంశాల పై అధికారులతో చర్చించారు.

# సీ.ఎం. రేవంత్ రెడ్డికి పాలాభిషేకం

**మోర్తాడ్ జూన్ 22, ప్రజా జ్యోతి ప్రతినిధి**

నిజాంబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం లో మోర్తాడ్ మండల కేంద్రంలో శనివారం రోజున మోర్తాడ్ మండల, గ్రామ కాంగ్రెస్ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు, నాయకులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ సీ.ఎం. రేవంత్ రెడ్డి చిత్రపటానికి, రాష్ట్ర క్యాబినెట్ మంత్రులకు, పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల, గ్రామ, కాంగ్రెస్ అధ్యక్ష కార్యవర్గ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వకాంగ్రెస్ సీ.ఎం. రేవంత్ రెడ్డి అధ్యక్షతన శనివారం రోజు క్యాబినెట్ మంత్రులతో సమావేశం నిర్వహించి, రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ పై ఆమోదం తెలపడం కాకుండా అమలు చేశారని మండల గ్రామ కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ అధికారంలో ఉన్న సందర్భంగా ఇచ్చిన హామీలను మాట తప్పకుండా అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే నన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం కాంగ్రెస్ అధినేత్రిసోనియా గాంధీ ఇచ్చిన మాట మేరకు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిందన్నారు. అలాగే ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లోను కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, సీ.ఎం. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే ఖచ్చితంగా రెండు లక్షల రూపాయల రైతుల రుణమాఫీని అమలు చేస్తామని ఇచ్చిన హామీని త్వరితగతిన అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ ఘనత అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీ.ఎం. రేవంత్ రెడ్డి మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల లోపు కుటుంబాలకు ఉచిత విద్యుత్, 500 రూపాయల సబ్సిడీ సిలిండర్లకు అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి దే అని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. మూడు నెలల పాటు పార్లమెంటు ఎన్నికలు రావడం, ఎన్నికల కోడ్ ఉండడంతో ప్రభుత్వం మిగతా హామీలను అమలు చేయలేక పోయిందన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి చూపిస్తున్నారని, అందుకు నిదర్శనం ఏ ,రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి, ఏ. ప్రభుత్వం, రెండు లక్షల రుణమాఫీ చేసిన దాఖలు లేవని, తెలంగాణ సీ.ఎం .రేవంత్ రెడ్డి రాష్ట్ర క్యాబినెట్లో మంత్రులతో, సంబంధిత అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి రెండు లక్షల రుణమాఫీ రైతులకు అమలు చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కి దక్కిందన్నారు. అంతేగాకుండా



రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని రైతు భరోసా, రైతు బీమా సైతం త్వరితగతిన ప్రతి రైతుకు అందిస్తారని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీల నేతలకు, నాయకులకు కాంగ్రెస్ ప్రభుత్వం పైవిమర్శలు చేయకుండ తావివ్వకుండా ప్రజా పాలన సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తుందన్నారు., తెలంగాణరైతుల, ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఇచ్చిన హామీలను కాకుండా మరిన్ని పథకాలను అమలు చేయనున్నారని వారు పేర్కొన్నారు. జై సీ.ఎం .రేవంత్ రెడ్డి, జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేశారు. ఈ పాలాభిషేక కార్యక్రమంలో మోర్తాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల రాములు, మోర్తాడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల అశోక్, మాజీ ఎంపీపీ గిర్మాజీ గంగాధర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గిర్మాజీ గోపి, మాజీ సర్పంచులు దోన్ పాల్ పర్స దేవన్న, నందం గౌడ్, సుంకేట్ మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీలు మోర్తాడ్ రమేష్, అజారుద్దీన్, మోర్తాడ్ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు జక్కం అశోక్, మోర్తాడ్ సొసైటీ డైరెక్టర్, కిసాన్ కేత్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బూత్ పురం మహిపాల్, మోర్తాడ్ ఉప సర్పంచ్ చొక్కాయి గంగారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వై .శ్రీ. ఎలాల శ్రీనివాస్, మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రభు దాస్, తక్కూరి కిషన్,తక్కూరి సతీష్ సీనియర్ మైనార్టీ నాయకులు ఎం.డి. నశీర్, ఫైవ్ స్టార్ ఆటో యూనియన్ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు ఎం.డి. అర్షద్, ఎండి నవీద్, జిల్లా కాంగ్రెస్ నాయకులు తీగల సంతోష్, సుదీర్, పాలెం కాంగ్రెస్ నాయకులు బద్దం ప్రవీణ్, బ్రహ్మయ్య, కుంట కిషన్, మునీర్, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

# ఎంపీ ఇంటిని ముట్టడించిన విద్యార్థి సంఘాల నాయకులు




**నిజామబాద్, ప్రజా జ్యోతి జూన్ 22 :** నీట్ పరీక్ష మరియు ఎన్ టి ఏ పరీక్షను వెంటనే రద్దు చేయాలంటూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిజామాబాద్ పార్లమెంట్ ధర్మపురి అరవింద్ ఇంటిని ముట్టడించారు. శనివారం నిజామాబాద్ లోని ఇంటిని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ముట్టడించడానికి వెళ్లడంతో పోలీసులు- విద్యార్థి సంఘం నాయకుల తోపులాట కావడంతో, సల్ప లాటి చార్జ్ చేసి, అరెస్టు చేశారు. నీట్ ఎన్ టి ఏ పరీక్షలను వెంటనే రద్దు చేయాలని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వెంటనే స్పందించాలని పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు గౌతం కుమార్, ఏఐపిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... దేశంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నీట్ పరీక్ష పత్రం లీకై కావడంతో భారీ ఎత్తున స్కామ్ జరిగిందని, ఒకే కేంద్రంలో 8 మందికి 720కి 720 మార్కులు రావడంపై అనుమానం వ్యక్తం అవుతుందని, విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి వెళ్తుందన్నారు. ఒక పరీక్ష పత్రం లీకేజ్ కు లక్షల్లో చేతులు మారాయని, లక్షల మంది విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం ఆటాడుకుంటుందన్నారు. సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలు చేయడం జరిగిందన్నారు. సుప్రీంకోర్టు పర్యవేక్షణలో ఉన్నత స్థాయి దర్యాప్తు జరపాలని, నీటి ఫలితాలు కేవలం రాజకీయ స్వార్థం మేరకే జూన్ 4న విడుదల చేయటం ఎంతవరకు సమంజసం అని అన్నారు. నీ ముట్టడి కార్యక్రమంలో పి డి ఎస్ యు, ఏఐపిఎస్యు, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ జిల్లా విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అక్రమ వ్యాపారం

**మోర్తాడ్ జూన్ 22, ప్రజా జ్యోతి ప్రతినిధి**



కార్యాలయాలకె పరిమితమవుతున్న అధికారులు బాల్కొండ నియోజకవర్గం ఇన్చార్జ్ నాయకుల ప్రోత్సాహంతో అక్రమ ఇసుక రవాణా కొనసాగిస్తున్న కాంగ్రెస్ నాయకులు నిజాంబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలో అక్రమ ఇసుక రవాణా బాల్కొండ నియోజకవర్గం మండలాల గ్రామాలలో పెద్ద వాగుల ప్రాంతాలలో గల గ్రామాల నుండి అక్రమ ఇసుక రవాణా తరలించడమే కాకుండ, ఓర్రెల నుండి సైతం అక్రమంగా ఇసుక రవాణా కొనసాగిస్తున్నారని మోర్తాడ్ మండల బి.ఆర్.ఎస్. మండల పార్టీ అధ్యక్షులు కల్లెడ ఏలియా శనివారం మోర్తాడ్ మండల అధికారి తాసిల్దార్ సత్యనారాయణకు, మోర్తాడ్ మండల ఎస్సై జి. అనిల్ కుమార్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కల్లెడ ఏలియా మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడవకముందే బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ నాయకుల ప్రోద్బలంతో మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు కొందరు విచ్చల విడిగా అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి అక్రమ ఇసుక రవాణా, అక్రమం మట్టి కొనసాగిస్తూ సహజ వనరుల దోపిడీ కి పాల్పడుతున్నారని ఆయన ఒకపక్క దేశవ్యాప్తంగా వర్షాలు లేక అతి భారీ నదులు, ప్రాజెక్టులు, ఎండిపోయి నీటి కొరత ఏర్పడుతుందని కేంద్ర ప్రభుత్వానికి సైతం నివేదిక బాల్కొండ నియోజకవర్గంలో చెరువులు, కుంటలు, వాగులు సైతం ఎండిపోయి వ్యవసాయ బోర్లు ఎత్తిపోతున్నాయని ఆయన అన్నారు. ఇప్పటికైనా బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక చొరవ తీసుకొని తమ కాంగ్రెస్ నాయకులు, అనుచరులు అక్రమ ఇసుక రవాణా, మొరం, మట్టి, తరలించకుండా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని, ప్రజలకు తాగునీరు, రైతులకు సాగునీరు ఎద్దడి తలెత్తకుండా ఉండేందుకై మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆదేశాల మేరకు అక్రమ ఇసుక రవాణా, అక్రమ మొరం, మట్టి, తరలించకుండా అధికారులకు వినతి పత్రాలు అందించాలని ఆదేశాలు జారీ చేయడంతో తాము బి. ఆర్. ఎస్ .పార్టీ మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కలిసి స్థానిక మోర్తాడ్ మండల తహల్దార్ కు, స్థానిక మోర్తాడ్ మండల ఎస్సై కి, వినతి పత్రం ద్వారా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికైనా అధికారులు ముద్దు నిద్దర వదిలి ప్రభుత్వ ఖజానాకి గండి కొట్టే వారిపై చర్యలు



తీసుకోవాలని అక్రమ రవాణాలను నియంత్రించాలని కల్లెడ ఏలియా అధికారులకు విన్నవించారు. అంతేకాకుండా కొందరు కాంగ్రెస్ నాయకులు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇన్చార్జి కాంగ్రెస్ నాయకుల ప్రోత్సాహంతో అక్రమ ఇసుక రవాణా, అక్రమ మొరం, మట్టి, తరలించకుండా నివారించాలని మండల బి.ఆర్.ఎస్. పార్టీ మండల అధ్యక్షులు కల్లెడ ఏలియా కోరుతూ హెచ్చరించారు. ఒకవేళ అక్రమ రవాణాలు నియంత్రించకపోతే, పార్టీ ఆదేశాల మేరకు, రైతుల, ప్రజల ఆకాంక్ష మేరకు తాగునీరు, సాగునీరు, ఎద్దడి ఏర్పడకుండా ఉద్యమాలను కొనసాగిస్తామని మండల బి.ఆర్.ఎస్. అధ్యక్షులు కల్లెడ ఏలియా అన్నారు. ఈ వినతి పత్రం కార్యక్రమంలో మోర్తాడ్ మండల ఎం.పీ.పీ. శివ లింగు శ్రీనివాస్ ,జడ్పిటిసి బద్దం రవి, మోర్తాడ్ గ్రామ మాజీ సర్పంచ్ బోగా ధరణి ఆనంద్, మండల వైస్ ఎంపీపీ తోగేటి శ్రీనివాస్, తీగల సుభాష్. మాజీ సర్పంచ్ దడివే నవీన్, మండల కో ఆప్షన్ సభ్యులు ఇంతియాజ్, ఏనుగు రాజేశ్వర్, నాయకులు సి.హెచ్. గంగాధర్ ,బి.ఆర్.ఎస్. నాయకులు గంధం మైపాల్, కమ్మర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాపాయి పవన్, కె,చిన్న రాజేశ్వర్, యూసుఫ్, మాజీ సర్పంచులు నాయకులు దేవదాస్, సాయిరాం, చిన్నారెడ్డి, సి.హెచ్. గంగాధర్, మురళి, రోహిత్, సంజయ్, ఉదయ్, రాజు, మహేందర్ పలువురు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన సూపర్వైజర్

**సిరికొండ జూన్ 22 (ప్రజా జ్యోతి)**

మండలంలోని తాళ్ల రామడుగు గ్రామంలో ని అంగన్వాడి కేంద్రాన్ని శనివారం సూపర్వైజర్ ప్రియదర్శిని సందర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.... అంగన్వాడి కేంద్రం ఆవరణలో వర్షాలు కురిస్తే నీరు నిలుస్తుందని గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులకు తెలియపరచడంతో మట్టి పోయించి చదును చేయించారని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి కార్యకర్త నిర్వహిస్తున్న రిజిస్టర్లు తనిఖీ చేశారు. గత 15 రోజుల క్రితం అంగన్వాడీ కేంద్రంపై దళితవాడ సభ్యులు మా అంగన్వాడి మాకు కావాలని సిడిపిఓ కు వినతి పత్రం అందజేయడంతో విచారణ నిమిత్తము వచ్చి యధావిధిగా పాత అంగన్వాడిలోనే పౌష్టికాహారం అందజేస్తామని తెలియపరచడంతోపాటు జనాభా ప్రాతిపదికన ఇంటింటి సర్వే త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు పూర్తిగా సర్వే చేశారా లేదని ఆరా తీశారు. గర్భిణులకు బాలింతలకు చిన్న పిల్లలకి పౌష్టికాహారం సమయానికి అందజేయాలని



అంగన్వాడి కార్యకర్తకు సూచించారు. కార్యక్రమంలో స్థానిక అంగన్వాడీ కార్యకర్త గ్రామ అభివృద్ధి సభ్యులు పాల్గొన్నారు.

# విశ్రాంత ఉపాధ్యాయుడు ప్రాథమిక పాఠశాలలో నోట్ పుస్తకాల పంపిణీ

**బోధన్,ప్రజాజ్యోతి,జూన్ 22 :** బోధన్ మండలంలోని ఆమ్దా పూర్,ఊట్ పల్లి గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలకు విశ్రాంత ఉపాధ్యాయుడు (ఎల్ఎఫ్ఎల్) శివప్రసాద్ రిటైర్మెంట్ సంధర్భంగా శనివారం విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా చదివి,తల్లి దండ్రులకు పాఠశాలకు మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ సూర్యకుమార్,ఊట్ పల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధన్ రాజ్,ఆమ్దా పూర్ మాజీ సర్పంచ్ నవాతే సత్యనారాయణ, ఊటుపల్లి మాజీ సర్పంచ్ కృష్ణా గుప్తా,ఉపాధ్యాయులు ఉమారాధ,పాపారావు, సంగమని,శివ కుమారి,వాసవి,విద్యార్థులు పాల్గొన్నారు.



# అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

**జెడ్పి సీఈవో ఉష**

**రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 22 :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక తీసుకున్నటువంటి అమ్మ ఆదర్శ పాఠశాలల్లోని అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేయాలని జెడ్పి సీఈవో ఉష అన్నారు. శనివారం రెంజల్ మండలంలోని కునేపల్లి ప్రైమరీ మరియు ఉన్నత పాఠశాలలను జరుగుతున్నటువంటి అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులను ఆమె పరిశీలించి, నాణ్యత లోపం లేకుండా పనులను త్వరలోనే పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో నీ రికార్డులను ఆమె తనిఖీ చేశారు. మండల లోని గ్రామాల అభివృద్ధికి జరగాలంటే ఇంటి పన్నులను పూర్తిస్థాయిలో వసూళ్లు చేసేలా కార్యదర్శులకు చర్యలు చేపట్టాలన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ లోలపు రజిని జెడ్పి సీఈవోకు సన్మానం చేపట్టారు. ఆమె వెంట మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్, ఎంపీవో గౌస్ ఉద్దీన్, మండల విద్యాశాఖ అధికారి గణేష్ రావు, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు ఉన్నారు.



# జర్నలిస్ట్ కుటుంబాన్ని పరామర్శించిన యూనియన్ నాయకులు

**రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 22 :**

రెంజల్ మండలంలోని కళ్యాపూర్ గ్రామానికి చెందిన చింత ప్రదీప్ కుమార్ ఆంధ్రజ్యోతిలో పనిచేస్తూ గత నెల 30వ తేదీన క్యాన్సర్ వ్యాధితో మరణించడం తో ఆయన కుటుంబ సభ్యులను నిజామాబాద్ జిల్లా టియూడబ్ల్యూజే అధ్యక్షులు ఎడ్ల సంజీవ్ పరామర్శించారు. శనివారం వారి సగృహంలో కలిసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. ప్రభుత్వం నుండి మరియు టియూడబ్ల్యూజే నుండి సంస్థ నుండి ప్రదీప్ కుటుంబానికి ఆర్థికపరంగా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. పరామర్శించిన వారిలో టియుడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి బాలాజీ, కోశాధికారి ప్రసాద్, కార్యనిర్వాన అధికారి సంజీవరెడ్డి, మాజీ ఎంపీటీసీ మోహన్, రెంజల్ మండల పాత్రికేయ మిత్రులు తదితరులు ఉన్నారు.



# గుడుంబా తయారుచేస్తే కఠిన చర్యలు తప్పవు

**సిరికొండ, జూన్ 22 (ప్రజా జ్యోతి)**

గ్రామాలలో,తాండాలలో గుడుంబా తయారు చేస్తే కఠిన చర్యలు తప్పవని,వారిపైన కేసులు నమోదు చేస్తామని భీంగల్ ఆబ్కారీ శాఖ సిఐ వేణు మాధవరావు అన్నారు. మండలంలోని గడ్డమీది తండా, నడిమి తండా, ముషీర్నగర్,వర్జిన్ తండా, ఒంటిప్ప తండాలలో శనివారం తెల్లవారుజాములో దాడులు నిర్వహించి (10) ఎల్టీఎస్ గుడుంబా, 200 లీటర్ల పులియబెట్టిన బెల్లం పానకం స్వాధీనం చేసుకుని (3) వ్యక్తు లను అరెస్టు చేసినట్లు తెలిపారు.అరెస్టు చేసిన ముగ్గురిపైన కేసులు నమోదుచేసమని తెలిపారు.ఏవరైన గుడుంబా కాచిన,అమ్మిన వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడులలో పి.వేణు మాధవ్ (ఇన్స్పెక్టర్) ఎక్సైజ్ భీమ్గల్,విలాస్ (ఇన్స్పెక్టర్) జిల్లా టాస్క్ ఫోర్స్ నిజామాబాద్, పి.స్వప్న (ఇన్స్పెక్టర్) ఎన్ఫోర్స్మెంట్ నిజామాబాద్,సిబ్బంది పాల్గొన్నారు.



# న్యాక్ ఆద్వర్యంలో నిరుద్యోగ యువకులకు ఉచిత శిక్షణ

**బోధన్,ప్రజాజ్యోతి,జూన్ 22 :**



నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ నిజామాబాద్ ఆద్వర్యంలో యువకులకు ల్యాండ్ సర్వేయర్,ప్లంబర్, జనరల్ సూపర్ వైసర్,కోర్సులలో లో 3 నెలలు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు న్యాక్ సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ సి హెచ్.ప్రభాకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.నిరుద్యోగ యువకులు ఈ నెల 30 వ తేది వరకు నిజామాబాద్ లోని క్రొత్త కలెక్టర్ కార్యాలయం దగ్గర గల ఐటి హబ్ ప్రక్కన గల న్యాక్ సంస్థ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. శిక్షణ కాలంలో యువకులకు ఉచిత భోజనంతో పాటు హాస్టల్ వసతి సౌకర్యం కలదని అన్నారు.పదవ తరగతి చదివిన నిరుద్యోగ యువకులు 18 సంవత్సరముల నుండి 35 సంవత్సరాలు లోపు యువకులు ఇట్టి అవకాశం సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.దరఖాస్తు చేసుకునే యువకులు తమ ఒరిజినల్ సర్టికేట్స్ తో పాటు ఆధార్ కార్డు,కుల ధ్రువీకరణ,అకౌంట్ పాస్ బుక్కు,పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకురావాలని అన్నారు.శిక్షణ అనంతరం ప్రభుత్వంచే గుర్తింపు పొందిన సర్టిఫికెట్ ఇస్తు ప్రయివేట్ రంగంలో ఉద్యోగం కల్పించ బడుతుందన్నారు. ఇట్టి సర్టిఫికెట్ పొందిన యువకులకు విదేశీ ఉద్యోగ అవకాశాల్లో ప్రాధాన్యత కల్పించ బడుతుందన్నారు.

# నీట్ ను రద్దు చేయాలి

**ధర్పల్లి ప్రజా జ్యోతి 22 జూన్**




నీట్ పేపర్ లీకేజ్ కి మోడీ ప్రభుత్వం బాధ్యత వహించాలని సిపిఐ ఎంఎల్ ఆర్మూర్ డివిజన్ సహాయ కార్యదర్శి ఆర్ రమేష్ డిమాండ్ చేశారు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం రోజు పార్టీ అనుబంధ విద్యార్థి సంఘాలతో కలిసి సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ విద్యను కాషాయీకరణ చేయాలన్న సంకల్పంతో మోడీ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతోందని ఆయన విమర్శించారు తక్షణమే నీట్ పేపర్ను రద్దుచేసి విద్యార్థులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పిడిఎస్యు రాష్ట్ర నాయకులు అనిల్ మండల నాయకులు ఆశిష్ దామోదర్ మమత చరణ్ రాజేష్ విక్రమ్ తదితరులు పాల్గొన్నారు

# నిజామాబాద్ ఎంపీ ని కలిసిన జడ్పిటిసి

**రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 22 :**

నిజామాబాద్ పార్లమెంట్ ధర్మపురి అరవింద్ ను రెంజల్ జడ్పిటిసి మేక విజయ సంతోష్ మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం నిజామాబాదులోని ఎంపీ నివాస గృహంలో జడ్పిటిసి కలిసి పుష్పగుచ్చాన్ని అందజేసి, ఆర్థిక శుభాకాంక్షలు తెలిపారు. రెంజల్ మండల అభివృద్ధికి ఎంపీ నిధుల నుండి నిధులు మంజూరు చేయాలని, గతంలో ఎంపీగా రెంజల్ మండలానికి నిధులు మంజూరు చేసి కృషి చేశారని జెడ్పిటిసి అన్నారు. ఎంపీ ని కలిసిన వారిలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మేక సంతోష్ ఉన్నారు.

